క్లుప్తంగా

కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు

వాకాడు: ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని వాకాడు ఎస్ఈబీ సీఐ శ్రీనివాసరావు హెచ్చరించారు. శనివారం ఆయన తన కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కోడ్ ఉల్లంఘిస్తే వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవన్నారు. అక్రమంగా మద్యం అమ్మకాలు చేసినా, తరలించినా కఠిన చర్యలు తప్పవని సీఐ శ్రీనివాసరావు తెలిపారు. ఎక్కడైనా బెల్టు దుకాణాలు ఉంటే 9440902514 నంబర్‌కు కాల్ చేయాలన్నారు.

కమనీయం.. సంగమేశ్వరుని కల్యాణం



కల్యాణాన్ని జరిపిస్తున్న అర్చకులు

కోట: గూడలిలో శ్రీకామాక్షీదేవి సమేత సంగమేశ్వరుని కల్యాణ మహోత్సవాన్ని శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. దేవస్థానంలోని స్వామివారి కల్యాణ మండపంలో భక్తజన సందోహం మధ్య వేదపండితులు కార్తీకశర్మ ఆధ్వర్యంలోని అర్చక బృందం కల్యాణ ఘట్టాన్ని జరిపించారు. కామాక్షీదేవి, సంగమేశ్వరున్ని పట్టువస్త్రాలు, పవిత్రపుష్పాలతో అలంకరించారు. వేదమంత్రోచ్చారణ, మంగళ వాయిద్యాల నడుమ సంగమేశ్వరుని కల్యాణం కమనీయంగా సాగింది. ఉభయకర్తలు స్వామి వారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు అందజేసి కల్యాణం జరిపించారు. వందలాదిమంది భక్తు లు కల్యాణాన్ని తిలకించారు. స్వామి వారి కల్యాణంతో పాటు ఆలయ ప్రాంగణంలో 11 జంటలు పెళ్లిళ్లు చేసుకుని ఒక్కటయ్యారు. దేవ దాయశాఖ ఈఓ శశాంక్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

నేడు రక్తదాన శిబిరం

కలువాయి: అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకుని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కలువాయి సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో కలువాయి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు రెడ్‌క్రాస్ చైర్మన్ జి.పెంచల పుల్లయ్య తెలిపారు. యువత రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

కనులపండువగా లక్ష్మీనరసింహుని కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

రాపూరు: పెంచలకోన క్షేత్రంలో శనివారం పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మీదేవి, చెంచులక్ష్మీదేవిల కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయం అభిషేకం, పూలంగిసేవ నిర్వహించారు. 10 గంటలకు స్వామి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను నిత్య కల్యాణ మండపంలో కొలువుదీర్చి కల్యాణం అత్యంత వైభవంగా జరిపించారు. సాయంత్రం 6 గంటలకు ఊంజల్‌సేవ నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

కండలేరులో 7.752 టీఎంసీలు

రాపూరు: కండలేరు జలాశయంలో శనివారం 7.752 టీఎంసీ నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 270 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5 ,లోలెవల్ కాలువకు 25 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.


ఆదర్శప్రాయుడు అంబేడ్కర్



బహుమతులు తీసుకున్న విద్యార్థినులు

దక్కిలి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆదర్శప్రాయుడని ఎస్ఐ చౌడయ్య తెలిపారు. ఏడీపీఎస్ ఆధ్వర్యంలో దక్కిలి జెడ్పీ హైస్కూల్‌లో శనివారం ముందస్తుగా అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. హైస్కూల్ చదువుకుంటున్న 7,8,9వ తరగతి విద్యార్థులకు వ్యాస రచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులు బహుమతులను ప్రదానం చేశారు. ఎస్ఐ, హెచ్ఎం నాగరాజు, ఏడీపీఎస్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్ శంకర్, దిలీప్, ఏడుకొండలు, రాఘవేంద్ర, యువరాజ్ పాల్గొన్నారు.

గాయపడిన వృద్ధుడి మృతి



మృతిచెందిన మీరయ్య

నాయుడుపేటటౌన్: అగ్రహారపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు చికిత్స పొందుతూ మృతిచెందాడు. అగ్రహారపేటకు చెందిన మీరయ్య(64) పట్టణంలోని ఓ రైస్‌మిల్లులో పనిచేస్తున్నాడు. మీరయ్య శుక్రవారం విధులు ముగించుకుని రాత్రి ఇంటికి వెళ్లే క్రమంలో రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మీరయ్యను స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతిచెందాడు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు.

అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాం

- ఇచ్చిన ప్రతిహామీ నెరవేర్చిన ఘనత జగనన్నదే
- ఆనంకు మంత్రి పదవి ఇవ్వలేదనే అభివృద్ధికి అడ్డంకులు
- రూరల్ మండలాల్లో జోరుగా ప్రచారం
- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



ప్రచారం చేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



నేదురుమల్లిపై పూలవర్షం కురిపిస్తున్న అభిమానులు

వెంకటగిరిరూరల్: రాష్ట్రంలో మళ్లీ జగనన్న పరిపాలన వస్తుందని, అటు రాష్ట్రంలో జగనన్న.. ఇటు వెంకటగిరి నియోజకవర్గంలో తాను..డబుల్ ఇంజిన్ ధమాకాలా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరి రూరల్ మండలంలో చిన్నన్నపేట, చిన్నపరెడ్డిపల్లి, కళపలపూడి, జీకేపల్లి, కుమ్మరిపేట, కె.ఉప్పరపల్లి, యాతలూరు, ఎండీ కండ్రిగ, వల్లివేడు గ్రామాల్లో శనివారం నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో నేదురుమల్లికి అడుగడుగునా ఘనస్వాగతం లభించింది. నేదురుమల్లి మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గం అభివృద్ధిలో 14 ఏళ్లు వెనుకంజలో ఉందన్నారు. పదేళ్లు ప్రతిపక్షాల వల్ల అయితే, నాలుగేళ్లు అధికార పక్షంలో ఉంటూ టీడీపీ మిత్రపక్షంగా వ్యవహరిస్తున్న ఆనం రామనారాయణరెడ్డి వల్ల అభివృద్ధి కుంటుపడిందన్నారు. మంత్రి పదవి ఇవ్వలేదన్న అక్కసుతో ప్రజలకు మంచి చేస్తున్న జగనన్నను విమర్శించడం ప్రారంభించారన్నారు. స్వంత గూటికి చేరిన ఆనం ఆత్మకూరులో ఉన్నా ఆత్మ మాత్రం వెంకటగిరి చుట్టూ తిరుగుతూనే ఉంటుందని ఆరోపించారు. తాను సమన్వయకర్తగా బాధ్యతలు స్వీకరించిన ఏడాదిన్నర కాలంలో నియోజకవర్గంలోని 72 వేళ ఇళ్లు తిరిగి ప్రతి గడప వద్దకు వెళ్లినట్లు తెలిపారు. వృద్ధులు, దివ్యాంగులను ఇబ్బందులు పెట్టే యోచనతోనే చంద్రబాబునాయుడు కుట్ర పన్ని వలంటీర్ల వ్యవస్థపై ఈసీకి ఫిర్యాదు చేసినట్లు ఆరోపించారు. 54 నెలలు ఇంటి వద్దకే సేవలు అందించిన వలంటీర్ల సేవలు మళ్లీ జగనన్న ప్రభుత్వంతో పునరావృతం అవుతాయని భరోసా ఇచ్చారు. మే 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా ఎం. గురుమూర్తిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అటవీ పొరంబోకు భూమిలో ఇళ్లు నిర్మించుకున్న వారికి మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి అయిన వెంటనే ఆరు నెలల్లో లబ్ధిదారులకు ఇంటి పత్రాలతో పాటు పక్కాగృహాలు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో 12 గ్రామాలను గుర్తించామని ఇప్పటికే ఈ సమస్యను సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలియజేశారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కె. శ్రీనివాసులరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఎం.వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ అధ్యక్షుడు నాగయ్య, సర్పంచ్ ఓజిలి సుబ్బరామయ్య, విజయలక్ష్మి, బత్తయ్య, సుమతి, నేతలు సదారెడ్డి, రాజారెడ్డి, రమణారెడ్డి, మోహన్‌రెడ్డి, వీరారెడ్డి, శేఖర్‌రెడ్డి, సాయిరాంరెడ్డి, యాత లూరు సుబ్బరాయులు, పాపిరెడ్డి, వేణురెడ్డి, బర్రి రామచంద్రారెడ్డి, మల్లికార్జున్, చిట్టిబాబు, వెంకటేష్ పాల్గొన్నారు.



గజమాలతో నేదురుమల్లికి నేతల స్వాగతం

నేదురుమల్లిని కలిసిన నేతలు

బాలాయపల్లి(సైదాపురం): వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని బాలాయపల్లి మండలం అలిమిలి ఎంపీటీసీ సభ్యురాలు కంటీపల్లి మాధవి, మహేంద్ర బాలాయపల్లి వైఎస్సార్‌సీపీ కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు.



నేదురుమల్లితో బాలాయపల్లి నేతలు

నేటి నుంచి నేదురుమల్లి ప్రచారం

కలువాయి: వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆదివారం కలువాయి మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. జగనన్న కోసం మేమంతా సిద్ధం ప్రచార కార్యక్రమాన్ని ఆయన దాచూరు నుంచి ప్రారంభించనున్నారు. ఉదయం 7 గంటలకు ప్రారంభమయ్యే కార్యక్రమానికి మండలంలోని వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు హాజరు కావాలని కలువాయి జెడ్పీటీసీ సభ్యుడు బి.అనిల్‌కుమార్‌రెడ్డి శనివారం ఓ ప్రకటనలో తెలిపారు.

పేదింట మెరిసిన విద్యా కుసుమం



ఇనమాల జనని

చిల్లకూరు: బల్లవోలు గ్రామానికి చెందిన ఇనమాల రమణయ్య, శ్రీలతల పెద్ద కుమార్తె ఇనమాల జనని. నెల్లూరు జిల్లా, సంగంలోని బాలికల గురుకుల కళాశాలలో చదువుకుంది. ఇంటర్ బైపీసీలో శుక్రవారం విడుదల చేసిన ఫలితాల్లో 1000 మార్కులకుగాను 974 మార్కులు సాధించింది. జనని మాట్లాడుతూ ఎంబీబీఎస్ పూర్తిచేసి కార్డియాలజీ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతానని, ప్రభుత్వం తనకు ఇప్పటివరకు అందించిన సంక్షేమ పథకాలు ఇంకా కొనసాగితే అనుకున్న లక్ష్యం పూర్తి చేస్తానంది.

మద్యం బాటిళ్లు స్వాధీనం

కోట: కోట క్రాస్ రోడ్డులో శనివారం పోలీసులు తనిఖీలు నిర్వహించి 50 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. చిల్లకూరు మండలం పార్లపల్లికి చెందిన కేశవులు ఎలాంటి అనుమతుల్లేకుండా బైక్‌లో మద్యం తరలిస్తుండగా పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నాగబాబు తెలిపారు.

జగనన్న ప్రభుత్వాన్ని బలపరచండి



ర్యాలీలో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి గురుమూర్తి, ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్


- బైక్ ర్యాలీతో ఆత్మవిశ్వాసం రెట్టింపు
- వ్యక్తిత్వాన్ని గమనించి తీర్పు ఇవ్వండి
- గూడూరు ప్రజలకు ఎంపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అభ్యర్థుల పిలుపు

గూడూరురూరల్: రాష్ట్రంలోని జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి బలపరచాలని తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి, గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ పిలుపునిచ్చారు. పట్టణంలో శనివారం 2 వేల బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించి కార్యకర్తల్లో జోష్ పెంచారు. బైక్ ర్యాలీతో గూడూరులోని కార్యకర్తలు, అభిమానులు, నాయకులలో ఆత్మవిశ్వాసం పెంపొందించారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ గూడూరు ప్రజలు గతంలో రెండు పర్యాయాలు వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టారని అదే క్రమంలో మరోసారి వైఎస్సార్‌సీపీని ఆదరించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గూడూరు ప్రజలు ఎల్లప్పుడు చిరునవ్వుతో ఆహ్వానించడం జరుగుతోందని ఈ క్రమంలోనే నేడు భారీగా చేపట్టిన ర్యాలీని ఆద్యంతం చిరునవ్వుతో స్వాగతం పలికి ఆశీర్వదించడం శుభపరిణామని అన్నారు. ప్రజలు జగనన్న ప్రభుత్వాన్ని ఆశీర్వదించి బలపరచాలని కోరారు. ఎప్పుడు ఎన్నికలు వస్తాయి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి తమ ప్రియతమ నాయకుడికి పట్టంకట్టాలని ఉవ్విళ్లూరుతున్నారని అన్నారు. మేరిగ మురళీధర్ మాట్లాడుతూ గూడూరు ప్రజల తీర్పు నియోజకవర్గానికి ఎంతో అవసరమని, ఎవ్వరు ఎలాంటి వారనే విషయాన్ని మనస్సులో ఉంచుకుని ఓటువేయాలని విజ్ఞప్తి చేశారు. వ్యక్తిత్వాన్ని గమనించి నిజాయితీ, సంస్కారం చూసి గతంలో నమ్మకం లేకుండా ప్రజలను మోసం చేసిన వారికి బుద్ధిచెప్పేలా తీర్పును ఇవ్వాలని ఆకాంక్షించారు. గూడూరు ప్రజలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును చూసి ఫ్యాను గుర్తులకు రెండు ఓట్లు వేసి వైఎస్సార్‌సీపీ తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని, ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగను గెలిపించాలని కోరారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొణకా దేవసేనమ్మ, పరిశీలకులు ఎంఆర్‌సీ రెడ్డి, సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌రెడ్డి, నేతలు యద్దల నరేంద్రరెడ్డి, చేవూరు విజయమోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ ఊటుకూరు యామిని, ఎంపీపీ బూదూరు గురవయ్య, మండల కన్వీనర్లు, బొమ్మిడి శ్రీనివాసులు, మల్లు విజయకుమార్‌రెడ్డి, పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, సన్నారెడ్డి శ్రీనివాసులరెడ్డి, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు సునీల్‌రెడ్డి, నాశిన నాగులు, నాగరాజు, సతీ ష్‌రెడ్డి, అట్ల శ్రీనివాసులరెడ్డి, బాబురెడ్డి, బల్లి వెంకటేశ్వర్లు, తాళ్లూరు శ్రీనివాసులు, మొబీన్‌బాషా, మగ్దూం, కాండ్ర నారాయణరెడ్డి పాల్గొన్నారు.



భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

శాస్త్రోక్తంగా తైలాభిషేకం



ప్రత్యేక అలంకరణలో శనీశ్వరస్వామి

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరస్వామికి శనివారం శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి నువ్వుల నూనె, మంచినూనె, పాలు, పెరుగు, చందనం, నారికేళం, కలశ జలాలతో అభిషేకం చేశారు. అనంతరం స్వామివారిని పలు పుష్పాలతో విశేషంగా అలంకరించారు. విశేష పూజలు నిర్వహించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

రామాలయానికి ఉత్సవమూర్తుల బహూకరణ





శోభాయాత్రతో ఆలయం వద్దకు చేరుకున్న భక్తులు, దాతలు అందించిన ఉత్సవమూర్తులు

నాయుడుపేటటౌన్: పట్టణంలోని బజారువీధి రామాలయంలో ప్రతిష్టించేందుకు సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామి ఉత్సవమూర్తులను శనివారం బహూకరించారు. స్థానిక శ్రీరామభక్తులు చాగణం సుమన్, ఏఎస్ఐ బీఎల్ శ్రీనివాసులు, అధ్యాపకులు గాదిరెడ్డి గోపి కలిసి రూ.2లక్షలకు పైగా విలువ కలిగిన ఉత్సవమూర్తులను అందజేశారు. ముందుగా ఉత్సవమూర్తులతో పట్టణంలో శోభాయాత్ర చేపట్టి రామాలయం వద్దకు చేరుకుని ఆలయ నిర్వాహకులకు అందించారు. ఉత్సవమూర్తులకు ఆలయ గర్భగుడిలో త్వరలో ప్రాణ ప్రతిష్ట చేయనున్నట్లు ఆలయ పూజారి చదలవాడ రవిశర్మ తెలిపారు.

ప్రభుత్వ కళాశాల విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కోట: ఇంటర్ మీడియట్ ఫలితాల్లో కోట ఏవీకేఆర్ ప్రభుత్వ హైస్కూల్, జూనియర్ బాలికల కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఈ మేరకు విద్యార్థులను శనివారం ప్రిన్సిపల్ సురేంద్రబాబు, ఉపాధ్యాయులు అభినందించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో 46 మందికి 33 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఎంపీసీలో యనమల శివాని 455, బైపీసీలో కొలంగారి మహిత 401 మార్కులు సాధించినట్లు తెలిపారు. కోట హైస్కూల్ స్థాయిని పెంచి జూనియర్ కళాశాలగా మార్చిన క్రమంలో ప్రభుత్వం అందించిన ప్రోత్సాహంతో ప్రైవేటు కళాశాలలకు దీటుగా ఫలితాలు సాధించామన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు.

టీడీపీకి ఇవే చివరి ఎన్నికలు

- బాబు మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరు
- వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరిరూరల్ : టీడీపీకి ఇవే చివరి ఎన్నికలని, చంద్రబాబు మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన వెంకటగిరి రూరల్ మండలంలోని చిన్నన్నపేట, కళవలపూడి, నీలకంఠపురం, చిన్నపరెడ్డిపల్లి, జీకేపల్లి, కుమ్మరిగుంట, కె ఉప్పరపల్లి, యాతలూరు, వల్లివేడు పంచాయతీలలో విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలే నెరవేర్చలేని బాబు, ఇప్పుడు వైఎస్సార్‌సీపీ హామీలు కాపీ కొడుతూ ప్రజలను మరోసారి మోసం చేసేందుకు సిద్ధమయ్యారని ధ్వజమెత్తారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చారని గుర్తుచేశారు.

వైఎస్సార్‌సీపీలోకి 200 టీడీపీ కుటుంబాలు

వెంకటగిరి రూరల్ మండలంలోని కె ఉప్పరపల్లి గ్రామంలో కళవలపూడి, యాతలూరు, కె ఉప్పరపల్లి గ్రామాలకు చెందిన సుమారు 200 టీడీపీ కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తలకు తగిన ప్రాధాన్యం ఇస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు కాల్తిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ఎం.వెంకటేశ్వర్లు, జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షులు నాగయ్య, సర్పంచ్ విజయలక్ష్మి, అక్కల బత్తెయ్య, ఓజిలి సుబ్బరామయ్య, నాయకులు సదారెడ్డి, సాయిరాంరెడ్డి, సంపూర్ణ, పుల్లయ్య, పంజాం ధనంజయ్య, రాజారెడ్డి, రమణారెడ్డి, సాయిరాంరెడ్డి, మోహన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, కంచి గురుప్రసాద్ పాల్గొన్నారు.



జీకేపల్లిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన టీడీపీ నేతలు

ముమ్మరంగా వైఎస్సార్‌సీపీ ప్రచారం



దక్కిలి: ప్రచారం నిర్వహిస్తున్న నేతలు



వెంకటగిరి 19వ వార్డులో..

దక్కిలి: మండలంలోని నాగవోలు, పెదయాచసముద్రం, వడ్డిపల్లి గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నేతలు శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్‌సీపీ వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, తిరుపతి ఎంపీ అభ్యర్థి గురుమూర్తిలను ఫ్యాన్ గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వైఎస్సార్‌సీపీ నేతలు డాక్టర్ మస్తాన్‌యాదవ్ బి.కృష్ణ, కె.ప్రభాకర్‌బాబు, ఎంపీపీ జి.రాజశేఖర్, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, జి.శివయ్యయాదవ్, ఖాదర్‌బాషా, వెంకటాద్రి, కె.పాపయ్య, కో–ఆప్షన్ మెంబర్ మహ్మద్ రహ్మతుల్లా సాహెబ్, పి.దశరథరామిరెడ్డి, ఏ.మల్లికార్జునరెడ్డి, వి.చలపతి, సురేష్, ఓ.కోటేశ్వరరావు పాల్గొన్నారు.


కలువాయిలో..

కలువాయి: మండలంలోని సీతారామపల్లి, రామన్నగారిపల్లి గ్రామాల్లో శనివారం వైఎస్సార్ సీపీ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తిరుపతి వైఎస్సార్‌సీపీ ఎంపీ అభ్యర్థి గురుమూర్తి, వెంకటగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని ఫ్యాను గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. జెడ్పీటీసీ సభ్యుడు అనిల్‌కుమార్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఎంపీ కృష్ణారెడ్డి, మాదన్నగారిపల్లి సర్పంచ్ దండు నరసింహులు, నేతలు షేక్ జిలానీ, షేక్ రఫీ, గోపిదేశి రమణయ్య, కృష్ణారెడ్డి, సన్నపునేని శ్రీనివాసులునాయుడు, బొట్టా రమణయ్యనాయుడు పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు: తానంచర్ల గ్రామంలో శనివారం వైఎస్సార్‌సీపీ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి గురుమూర్తిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. వంకివోలు కోటేశ్వరరెడ్డి, ఎద్దల బాలకృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి, గోపాల్‌రెడ్డి, శ్రీరాములు, రాజవర్ధనరాజు, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

సైదాపురం(వెంకటగిరి): వెంకటగిరి మున్సిపాలిటిలోని 1వ వార్డు, 12వ వార్డు, 14వ వార్డు, 19వ వార్డు, 21వ వార్డులలో ఆయా వార్డు కౌన్సిలర్లు పేర్నాటి సుబ్బారావు, కోమ గోపాలకృష్ణ, ఆరి శంకరయ్య, వహిద, జి ఢిల్లీబాబుల ఆధ్వర్యంలో శనివారం విస్తృతంగా వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యక్రమాలు జరిగాయి. మేలో జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి ఎం.గురుమూర్తిని ఫ్యాన్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. నేతలు మైనారిటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి యస్థానిబాషా, వలికల కృష్ణయ్య, కూనా మల్లికార్జున్, రాయపాటి శివకుమార్, మేకల శ్రీనివాసులు, నల్లమేకల నాగరాజు, రొంటాల చిన్నా, సిహెచ్ సుబ్రమణ్యం, సురేష్, వెంకటేశ్వర్లు, జగ్గారావు, పోలయ్య, బాబు, చంటి, రవి, నారాయణ, శ్రీరామ్ రమణమ్మ, వక్ఫ్‌బోర్డు సభ్యులు తాజుద్దీన్, హనుమంతరావు, అనంతకుమార్, కేశవులు, మునిరాజ, ఖాదర్‌బాషా, చక్రి పాల్గొన్నారు.



వెంకటగిరి 21వ వార్డులో..



కలువాయి: సీతారామపల్లిలో నేతల ప్రచారం



తానంచర్లలో నేతలు